జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# స్వామివారిని దర్శించుకున్న...జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి





**జనసముద్రం న్యూస్, పోలవరం నియోజకవర్గం, ఫిబ్రవరి 11,**

పట్టిసీమలోని భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వరస్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించేందుకు బుధవారం పట్టిసీమ ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ లకు ఆలయ ఈ ఓ, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలు, మంగళవాయిద్యాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు అంతరాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి, కలెక్టర్, జేసీ లను దుశ్శాలువాతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని,. తీర్థ, ప్రసాదాలను అర్చకులు అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో క్యూ లైన్లు, సమాచార కేంద్రం, ప్రసాదం కౌంటర్లు, పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేసే ప్రదేశాలను కలెక్టర్, జేసీ పరిశీలించారు. ఆలయంలోనికి ప్రవేశించే సమయంలో ఎటువంటి తొక్కిసలాటకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ వెంకటరమణ, డీ ఎస్పీ వెంకటేశ్వరరావు, ఆలయధర్మకర్త మండలి చైర్మన్ కుంచనచర్ల జగన్నాధరావు, ఆలయ కమిటీ సభ్యులు వీరభద్రరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవా సంఘం యొక్క సేవలు అభినందనీయం : హెడ్మాస్టర్ ఉషారాణి





**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 11;**

శ్రీ వాసవి సేవా సంఘం సేవలు అభినందనీయమని మాచర్ల జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏ. ఉషారాణి అన్నారు. బుధవారం వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే జామెంట్రీ బాక్సులు, ప్యాడ్లు, పెన్నులు, నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని శ్రీ వాసవి సేవా సంఘం అధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. శ్రీ వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 235 మంది విద్యార్థినులకు బుధవారం విద్యా ఉపకరణాలను పంపిణీ చేశారు. విద్యార్థినులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే విధంగా ప్యాడ్లు, పెన్నులు, జామెట్రీ బాక్స్‌లు, నోట్‌బుక్స్ తదితర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రాచమడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యే భవిష్యత్తుకు మార్గదర్శకమని తెలిపారు. విద్య అనేది జీవితాన్ని మార్చగల శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. రాబోయే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ధైర్యంగా హాజరై మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం తమ సంఘం లక్ష్యమని వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యార్థులు సేవా సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గోళ్ల వెంకట బాల జనార్ధనరావు, కోశాధికారి వెంకట నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఓబులశెట్టి నాసరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్డగాళ్ళ ఉషారాణి, ఉపాధ్యాయులు పోలా మల్లిఖార్జునరావు, కృష్ణారెడ్డి, శ్రీలత, వీరకుమారి, శివపార్వతి, రహిమూన్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్ట్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 11 ఫిబ్రవరి :**

ఈనెల 4న చౌడేపల్లి మండలం దిగువ పల్లె పంచాయతీ యానాది పాలెం లో హత్యాయత్నం కేసులో వరుసకు తమ్ముడైన అక్కను ఆస్తికోసం కొడవలితో దాడి చేసిన వైనం. తీవ్ర గాయాలైన గంగులమ్మ రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంది.

బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన చౌడేపల్లి పోలీసులు. నిందితుడు నాగరాజును కొలింపల్లి బస్టాపు వద్ద అరెస్ట్. పుంగనూరు కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు తరలిస్తున్నట్లు వెల్లడించిన చౌడేపల్లి ఎస్సై నాగేశ్వరరావు.

# నాలుగు 104 వాహనాలు రాయచోటి ప్రభుత్వాసుపత్రి ఆవరణ నుంచి మాయం

## మరమ్మతులు ఉన్నాయని పక్కన పెట్టిన నాలుగు 104 వాహనాలు మాయం.







**జనసముద్రం న్యూస్, మదనపల్లి (రాయచోటి), అన్నమయ్య జిల్లా, 11 ఫిబ్రవరి:-**

అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రభుత్వ వైద్య శాల లో నాలుగు 104 వాహనాలను దొంగలించారంటూ ఆరు నెలల తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేసిన జిల్లా వైద్యాధికారి. ఆ నాలుగు 104 వాహనాలు రాయచోటి డంపింగ్ యార్డ్ లో జెసిబి సహాయంతో సామాన్లు విడగొట్టికొంతమందిబయటమార్కెట్లోఅమ్ముకుంటున్నారన్న వీడియోలు సోషల్ మీడియాలో రావడంతో వైద్యాధికారులు అప్రవత్తమై పోలీసులకు ఫిర్యాదు చేశారు అని స్పష్టంగా తెలుస్తుంది.

ఎవరి అనుమతి లేకుండా సిబ్బంది ఈ 104 వాహనాలను ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డంపింగ్ యార్డ్ కు తరలించడం వెనక ఏదో కుట్ర కోణం దాగుందన్న అనుమానం మొదలైంది. ఇందులో వైద్య సిబ్బంది మరియు ఇంకె ఎవరు పాత్ర ఉందో పోలీసులు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఎస్ఎస్ సీ పరీక్షల సిద్ధతపై పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్

## -జీటిడబ్ల్యుఏఎస్ పాఠశాలల్లో అకడమిక్ ప్రమాణాల తనిఖీ.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.ఫిబ్రవరి:తేది 11**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలంలోని జీటిడబ్ల్యుఏఎస్ బాలుర పాఠశాల (కొయ్యూరు1),జీటిడబ్ల్యుఏఎస్ బాలికల పాఠశాల (పీ.మాకవరం),జీటిడబ్ల్యుఏఎస్ బాలుర పాఠశాల (శరభన్నపాలెం)లనుఅసిస్టెంట్ కలెక్టర్ సాహిత్(ఐఏఎస్)శుక్రవారం సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన పాఠశాలల్లో విద్యార్థుల అకడమిక్ ప్రమాణాలు,రాబోయే పదవ తరగతి పరీక్షలకు సిద్ధతపై ఉపాధ్యాయులతో సమీక్షించారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువుపై అవగాహన పొందారు.తరగతి గదులు,వసతి గృహాలు, భోజనశాలలను పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు.కొయ్యూరు1 జీటిడబ్ల్యుఏఎస్ బాలుర పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల ఫలితాలు మెరుగుపడేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,రోజువారీ స్టడీ ప్లాన్ అమలు చేయాలని,బలహీన విద్యార్థులకు అదనపు కోచింగ్ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 17, 18న మనుగోపుల లో జరిగే ఏజెన్సీ గిరిజన సంఘం మహాసభలను విజయవంతం చేయాలని కొయ్యలగూడెంలో కళాకారులతో ప్రదర్శన - ప్రచారం





**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 11,**

ఫిబ్రవరి 17, 18- 2026న ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా మహాసభలు పోలవరం మండలం మనుగోపుల లోని కామ్రేడ్ కారం పార్వతి స్మారక స్తూపం వద్ద జరగనున్నాయి. ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఏజెన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొయ్యలగూడెంలోని సంత మరియు ప్రధానమైన కూడళ్లలో ప్రదర్శన- ప్రచారం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు మాట్లాడుతూ రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన హక్కుల అమలకై, ఆదివాసీ సంక్షేమ చట్టాల అమలుకై, గిరిజనేతర భూస్వాముల స్వాధీనంలో ఉన్న భూములకై గత ఐదున్నర దశాబ్దాలుగా పోరాడుతుందని అన్నారు. ప్రభుత్వాలు అభివృద్ధి పేరిట ఆదివాసుల మనుగడే ప్రశ్నార్థకమయ్యే విధంగా విధానాలను, కొత్త కొత్తచట్టాలను రూపొందిస్తున్నారని వీటికి వ్యతిరేకంగా ఆదివాసి ప్రజలు సంఘటిత పోరాటాలకు సంసిద్ధం కావాలని, అందులో భాగంగా ఫిబ్రవరి 17, 18న జరగనున్న ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా మహాసభలకు ఆదివాసి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు సవలం రాంబాబు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా గిరిజనులు అన్యాక్రాంతమైన తమ భూములను స్వాధీనం చేసుకొని సాగు చేస్తున్న వాటికి పాలకులు హక్కులు కల్పించకుండా గిరిజనేతర్లకు ఉన్న దొంగ సెటిల్మెంట్ ఆర్డర్లను ఆధారం చేసుకుని గిరిజనుల భూములు అప్పగించడానికి ప్రభుత్వాలు చేస్తున్న చర్యలను ఆదివాసీ ప్రజలందరూ ఖండించాలన్నారు, ఏజెన్సీ ప్రాంతాల్లో జీ.వో నెం. 3 ను పునరుద్ధరించి 100% ఉద్యోగాలు ఆదివాసి యువతకే కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆదివాసి ప్రాంతాల్లో విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు, 17-2-2026 ఉదయం 11 గంటలకు ఆదివాసి ప్రదర్శన, మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభ సభ జరుగుతుందని దీనికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు గారు ప్రారంభోపన్యాసం చేస్తారని,రైతు కూలి సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఝాన్సీ ప్రధాన వక్తగా పాల్గొంటున్నారని, ఇంకా అనేకమంది ఆదివాసీ నాయకులు, ప్రజాతంత్ర వాదులు పాల్గొంటారని ఈ మహాసభలకు ఆదివాసి ప్రజానీకం పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు,

ఈ కార్యక్రమంలో ప్రజా కళాకారులు వేసిన కళారూపాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# సదుం మండలం మినహా మిగిలిన 24 మండలాలలో బర్డ్ ఫ్లూ గుర్తించబడలేదు

**- బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ల ఖననం ప్రక్రియ పూర్తి.**
**- బర్డ్ ఫ్లూ పై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.**
**- బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుంది -జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**
**- 100 డిగ్రీలకు పైగా వేడి చేసిన మాంసం మరియు గుడ్లను నిరభ్యంతరంగా తినవచ్చు-పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్.**



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 11:**

సదుం మండలంలోని పుత్తవారిపల్లె, అమ్మగారి పల్లె, కంభం వారి పల్లెలోని కోళ్ల ఫారాలలో మినహా మిగిలిన 24 మండలాలలో బర్డ్ ఫ్లూ గుర్తించబడలేదని, బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ళ ఖననం ప్రక్రియ స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ప్రకారం పూర్తయిందని, ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సదుం మండలంలోని మూడు కోళ్ల ఫారాలలో గుర్తించిన బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లను స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ప్రకారం ఖననం చేయడం పూర్తయిందని మిగిలిన 24 మండలాలలో ఎక్కడా కూడా బర్డ్ ఫ్లూ నమోదు కాలేదని ప్రజలెవరు బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల సమన్వయంతో సదుం మండలం నుండి ఇతర ప్రాంతాలకు కోళ్ల సరఫరా జరగలేదని పేర్కొన్నారు.

బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లా సదుం మండలం పుత్తవారిపల్లె, అమ్మగారి పల్లె, కంభం వారి పల్లె, గ్రామాలకు చెందిన ముగ్గురు రైతుల కోళ్ల ఫారాలలో చనిపోయిన కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లుగా నిర్ధారణ అయిన అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో... మూడు కోళ్ల ఫారాల లోని కోళ్లను స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ద్వారా బ్లీచింగ్ పౌడర్ సున్నం లను ఉపయోగించి కోళ్లను ఖననం చేసినట్లుగా పేర్కొన్నారు. కోళ్ల ఖననంలో పాల్గొన్న పశుసంవర్ధక శాఖ సిబ్బందిని సదుం మండలంలోని క్వారంటైన్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కోళ్ల నుండి మనుషులకు బర్డ్ ఫ్లూ సోకే అవకాశాలు దాదాపు శూన్యం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 100 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతతో వేడి చేసిన చికెన్ ను మరియు గుడ్లను నిలభ్యంతరంగా తినవచ్చు అని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల నుండి సందర్శకులను కోళ్ల ఫారాల వద్దకు రానివ్వద్దని కోళ్ల ఫారాలు యజమానులకు సూచించినట్లుగా పేర్కొన్నారు. పైన తెలిపిన మూడు కోళ్ల ఫారాల మినహా జిల్లాలో ఎక్కడా కూడా బర్డ్ ఫ్లూ నమోదు కాలేదని పేర్కొన్నారు.

# డిగ్రీ కళాశాలలో వినియోగదారుల హక్కులపై అవగాహన వర్క్‌షాప్

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.పీబ్రవరితేది 11**

కొయ్యూరు మండలం మర్రిపాలెంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానమంత్రి ఉషా జీఐఈఐ పథకం నిధులతో “వినియోగదారుల హక్కులు మరియు రక్షణ చట్టాలు” అనే అంశంపై అవగాహన వర్క్‌షాప్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జీడీసీ పాడేరు ప్రిన్సిపాల్ డా. వి.చిట్టబ్బాయి అధ్యక్షత వహించారు.వర్క్‌షాప్ కన్వీనర్‌గా జీడీసీ మర్రిపాలెం ప్రిన్సిపాల్ డా.సుధ వ్యవహరించగా,కార్యక్రమ సమన్వయకర్తగా ఆంగ్ల విభాగ అధ్యాపకురాలు

డా.జి.మేరీ పుష్ప,సహ-సమన్వయకర్తగా చరిత్ర విభాగ అధ్యాపకురాలు భువనేశ్వరి దేవి పనిచేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య వనరుల వ్యక్తిగా టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్,ముంబైకి చెందిన టి.టి.ఎస్.ఎం.తేజా హాజరై, వినియోగదారుల హక్కులు మరియు రక్షణ చట్టాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ప్రతి వినియోగదారుడికి ఉన్న హక్కులు, నాణ్యతలేని లేదా లోపభూయిష్ట వస్తువులపై ఎలా ఫిర్యాదు చేయాలి, వినియోగదారుల కోర్టులో ఎలా కేసు వేయాలివంటి అంశాలను నిజజీవిత ఉదాహరణలతో వివరించారు. వినియోగదారులు తమ హక్కులను తెలుసుకునిచట్టపరిరక్షణనుఎలావినియోగించుకోవాలో స్పష్టంగా తెలియజేశారు.

ఈ వర్క్‌షాప్‌ను క్రిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్, విశాఖపట్నం వారు నిర్వహించారు.కార్యక్రమంలో





కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, వినియోగదారుల హక్కులపై తమకు స్పష్టమైన అవగాహన ఏర్పడిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# విశ్వబ్రాహ్మణుల దశాబ్దాల కల సాకారం

## స్మశాన వాటికకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఫిబ్రవరి 11;**

మాచర్ల పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి దశాబ్దాలుగా ఉన్న స్మశాన వాటిక సమస్య పరిష్కారానికి బుధవారం అడుగులు పడ్డాయి. మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ స్వామి దేవాలయం నుండి జమ్మలమడక గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న స్మశాన వాటికను అభివృద్ధి చేసేందుకు కసరత్తు ప్రారంభమైంది.

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సానుకూల స్పందన**

విశ్వబ్రాహ్మణ సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, టీడీపీ సీనియర్ నాయకులు సంబోజు వేణు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు మామిళ్ళపల్లి భ్రమరాచారి మరికొందరు సంఘ నాయకులతో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. సామాజిక వర్గం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే తక్షణమే సానుకూలంగా స్పందించారు.

ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సంబోజు వేణు మాట్లాడుతూ.. “మా సామాజిక వర్గానికి సరైన స్మశాన వాటిక లేక గత కొన్నేళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

ఈ విషయాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లగానే ఆయన పెద్ద మనసుతో స్పందించారు. స్మశాన వాటిక చుట్టూ రక్షణ గోడ, ఒక గది నిర్మాణం మరియు నీటి వసతి కల్పిస్తానని హామీ ఇచ్చారు.

సామాజిక వర్గం పట్ల ఆయన చూపిన చొరవ అభినందనీయం“ అని కొనియాడారు.

ఎమ్మెల్యే భరోసా ఇవ్వడంతో ముమ్మరంగా పారిశుధ్య పనులు, స్మశాన వాటిక వద్ద ఉన్న ముళ్ళ పొదలను, చెత్తను తొలగించే పనులను సంఘ నాయకులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

త్వరలోనే ఈ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, సామాజిక వర్గానికి అందుబాటులోకి తీసుకువస్తామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు జిల్లేపల్లి మల్లిఖార్జునరావు, తాలూరి మోహన్ రావు, జిల్లేపల్లి కృష్ణ, సత్యనారాయణా చారి, పలువురు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు ను సన్మాంచిన సఫి నాయక్, నిమ్మనపల్లి పవన్ కుమార్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 11**

లక్కిరెడ్డి పల్లె మండలం చౌటపల్లె గ్రామం గొల్లపల్లె కు చెందిన గురుస్వామి సోడి వెంకటేశ్వర్లు యాదవ్ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి నూతన చైర్మన్ గా ఎన్నికైన శుభ సందర్భంగా వెంకటేశ్వర్లు యాదవ్ నీ దూశ్యాలు వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్,లక్కిరెడ్డి పల్లె మండల జనసేన అధ్యక్షులు నిమ్మనపల్లి పవన్ కుమార్

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ అహ్మద్ అలీ,అహ్మద్,మల్లినాయుడు,ఆదిమూలం రామచంద్ర, భద్రయ్య నాయుడు, సోము, మస్తాన్, రవీంద్ర, రియాజ్, మౌలాలి, సురేంద్ర నాయుడు, మహబూబ్ భాష, తదితరులు పాల్గొన్నారు.



## రెసిడెన్షియల్ జూనియర్ కళశాల సందర్శించిన ఆర్డీవో మురళీకృష్ణ. మాచర్ల ఎమ్మార్వో బి. కిరణ్ కుమార్

జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11

పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశాల మేరకూ గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి మురళీకృష్ణ,మాచర్ల మండల రెవెన్యూ అధికారి కిరణ్ కుమార్,మరియు ఆంధ్ర రీజినల్ డెప్యూటీ సెక్రటరీ రఘునాద్ ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ను సందర్శించారు.విద్యార్థుల మధ్య జరిగిన అవాంఛనీయ సంఘటన కు సంభందించిన వివిధ అంశాలపై కళాశాల ప్రిన్సిపాల్ సరోజిని ని అడిగి తెలుసుకున్నారు.
అనంతరం విలేఖరుల సమావేశం లో గురజాల ఆర్డీవో మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు రెండు గ్రూపులమధ్యజరిగినగొడవలోరాళ్ళూరువ్వుకున్నారని , ఆ సమయంలో మరికొంత మంది విద్యార్థులు పరుగులుతీసేక్రమంలోవిద్యార్థులకుగాయాలయ్యాయని,అటువంటి వారికి మెరుగైన చికిత్స





అందిశీచటం జరుగుతుందని అన్నారు.
ముందుగా గాయపడిన విద్యార్థుల వద్దకు స్వయంగా వెళ్లి రాళ్ళూరువ్వాకోవటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో సోదరి స్వభావం తో కలసి మెలగాలని మరికొన్ని రోజుల్లో పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఇలా జరగడం బాధాకరం అని విద్యార్థులు ఇటువంటి వి పట్టించుకోకుండా తమతమ చదువు లపై శ్రేద్ద వహించ ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు ముమ్ముందు మంచి ఉజ్వల భవిష్యత్తు ఉందని ఇటువంటి చర్యలు మరల పునరావృతం కాకూడదు అని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని వారిలో ఉత్తేజాన్ని నింపారు.
ఈకార్యక్రమంలో విజయపురిసౌత్ ఎ. ఎస్సై. సోమయ్యమరియు సిబ్బంది,వి.ఆర్.ఓ.రవి కుమార్, వి.అర్.ఎ. రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఈ టెక్నో స్కూల్ విద్యార్థులన అభినందించిన వన్ టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాసరావు.

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.11.

స్థానిక రాజేంద్రనగర్ సమీపంలో నిర్వహిస్తున్న నారాయణ ఈ–టెక్నో స్కూల్ లో ఈ రోజు ఒక ప్రత్యేకమైన సందర్భం జరిగింది.
వన్‌టౌన్ సీఐ శ్రీ కొండపల్లి శ్రీనివాస నాసా ప్రాజెక్టులోపాల్గొన్నవిద్యార్థులను అభినందించడానికి పాఠశాలను సందర్శించారు.
వారి సందర్శన విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని, ప్రేరణను కలిగించింది. సీఐ కొండపల్లి శ్రీనివాస్ విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నతశిఖరాలనుఅధిరోహించాలని ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమం పాఠశాలకి గౌరవకరమైనది మరియు విద్యార్థుల ప్రతిభకు ఒక గుర్తింపుగా నిలిచింది.
ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ నారాయణ విద్యార్థులను ఆత్మీయంగా పలకరించారు.
అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ప్రపంచ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో గుడివాడ నారాయణ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.
విద్యార్థుల ప్రతిభ, కృషి, పట్టుదలలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని




ఆశీర్వదించారు.
ఈ విజయం పాఠశాలకు మాత్రమే కాకుండా గుడివాడ పట్టణానికే గర్వకారణమని
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బీకేవి సుమంత్ మాట్లాడుతూ, గుడివాడ నారాయణ విద్యార్థులు లివింగ్ ఇన్ హెల్త్ స్పేస్ " అనే ప్రాజెక్టులో భాగంగా " నోబుల్ న్యూట్రిషన్" అనే అంశంపై విశేష పరిశోధన నిర్వహించారని తెలిపారు.
అంతరిక్షంలో నివసించడానికి అనువైన వస్తువులు, అలాగే పోషక విలువలతో కూడిన ఆహారంపై విద్యార్థులు విశాలంగా అధ్యయనం చేసి, తమ ప్రాజెక్టును నాసా వారికి సమర్పించినట్లు చెప్పారు.
ఈ ప్రాజెక్టుకు ప్రపంచ స్థాయిలో మొదటి బహుమతి లభించడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.
విద్యార్థుల కృషి, గురువుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైందని ఆనందం వ్యక్తం చేశారు
ఇంతవరకు గుడివాడలో ఏ విద్యాసంస్థ సాధించని ప్రగతి, కీర్తి మరియు విద్యార్థుల ప్రతిభను నారాయణ విద్యార్థులు నాసా వేదికపై ప్రపంచ స్థాయిలో చాటారని తెలిపారు. ఈ విజయం ఈ పాఠశాలకే కాకుండా గుడివాడ పట్టణానికి గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నారాయణ విద్యార్థులు రాజ్, ఈశ్వర్ తేజ, నిఖిత, పార్దివ తేజ్, పూర్ణశ్రీ, రోశన్, , తేజశ్వి వర్ధన, సాయి జాహ్నవి పాల్గొన్నారు.
అలాగే ఈ కార్యక్రమంలో ఏవో జయకుమార్ , దీన్ దేవేంద్ర పవన్, ఏ.జీ. ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, మరియుసీఐకొండపల్లిశ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ విజయంతో నారాయణ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వసతి గృహాలలో మెనూ తప్పనిసరిగా పాటించాల్సిందే

- భోజనాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్
- మెనూ పాటించని ఏజెన్సీ లపై చర్యలు
- మెనూ పాటించని ఇటికలకోట గిరిజన ఆశ్రమ పాఠశాల వంట ఏజెన్సీ కి షోకాజ్ నోటీసు
- ఇటికలకోట ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి...





ఏలూరు, పోలవరం మండలం,
జనసముద్రం న్యూస్ ( ప్రతినిధి) ఫిబ్రవరి, 12 :

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందించాలని, మెనూ పాటించని ఏజెన్సీ లపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. పోలవరం మండలం ఇటికలకోట ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆకస్మికంగా తనిఖీ చేసి, ఉపాధ్యాయుల విద్యా బోధన, మెనూ ని, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించని ఏజెన్సీ పనివారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, షోకాజ్ నోటీసు జారీ చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించే లక్ష్యంతో ప్రతీరోజు అందించాల్సిన ఆహారంతో కూడిన మెనూ ని నిర్దేశించిందని, ప్రతీ పాఠశాల, వసతి గృహాలలోనూ నిర్దేశించిన మెనూ కితగ్గకుండాఆహారంఅందించాల్సి ఉంటున్నదన్నారు. వసతి గృహంలో వండిన ఆహారాన్ని కలెక్టర్ స్వయంగా రుచి చూసారు. ఇటికలకోట ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సరైన ఆహారం అందించలేదని గుర్తించానన్నారు. ఇది సహించరానిదన్నారు. సంబంధిత వంట ఏజెన్సీ కి షోకాజ్ నోటీస్ అందించాలని, ప్రతీరోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా..లేదా అని ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు.
ఈ సందర్భంగా పాఠశాలలోని 3,4,5,10 వ తరగతులు క్లాసు రూమ్ లకు వెళ్ళి వారు అభ్యసించే పాఠాలు అడిగి తెలుసుకున్నారు.
కొంతసేపు ఉపాధ్యాయునిగా మారి విద్యార్థులకు పాఠాలుచెప్పారు. విద్యార్థులతో మమేకమయ్యారు.. ఈ సందర్భంగా విద్యార్థులను పెద్దయ్యాక ఏమి అవుతారని అడిగి తెలుసుకున్నారు. కొంత మంది ఐపిఎస్, సాఫ్ట్వేరు, డాక్టరు, పోలీసు, టీచర్లు అని చెప్పగా, నోవాపు రెడ్డి అనే విద్యార్థి నేను జిల్లా కలెక్టర్ అవుతానని చెప్పగానే, కలెక్టర్ నవ్వుతూ కష్టపడి సాధించాలని చెప్పారు.
హాజరుపట్టీని పరిశీలించి, హాజరు గాని విద్యార్థులు తల్లి,తండ్రులతో జిల్లా కలెక్టరు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. అనంతరం పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఆటస్థలం, ఆర్వో ప్లాంటు, టాయిలెట్స్ , తదితర వాటిని పరిశీలించారు.
ఐటిడిఎ పివో కె.రాములు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ డిడి పి.జగన్నాధ రావు, సహాయ గిరిజన సంక్షేమ శాఖ జనార్ధన రావు, తహశీల్దారు బి.సాయిరాజు, యంపిడివో సి.హెచ్.శ్రీనివాసు బాబు, డిప్యూటీ యంపిడివో యల్.రవికుమార్, మండల వివిధ శాఖలు అధికారులు, ప్రిన్సిపాల్ సోయం రామారావు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థులు, తదితరులు . కలెక్టర్ వెంట ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని మహిళ మృతి

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం
జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

దుమ్మగూడెం మండలం మొలకపాడు క్రాస్ రోడ్ వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో బైక్ మీద వెళుతున్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, చర్ల మండలం బిఎస్ రామయ్య నగర్ గ్రామానికి చెందిన కమల 30 తన కొడుకు సతీష్ తో బంధువుల ఇంటికి వెళ్లి వస్తున్న క్రమంలో ముల్కపాడు క్రాస్ రోడ్ వద్ద వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని భద్రాచలం నుంచి చర్ల వైపు వెళ్తున్న లారీ వేగంగా దూసుకు వచ్చి వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో బైకు అదుపుతప్పి క్రింద పడింది. బైక్ వెనుక ఉన్న మహిళ కమల రహదారిపై క్రింద పడగా అతివేగంగా వస్తున్న లారీ కమల తలపై వెళ్లడంతో అక్కడికక్కడే మహిళ మృతి చెందింది అని స్థానికులు తెలిపారు.
అనునిత్యం చర్ల, వాజేడు వెంకటాపురం నుండి వందల సంఖ్యలో ఇసుక లారీలు అతివేగంగా ప్రయాణిస్తున్నాయని నిత్యం రోడ్డు ప్రమాదాలకు అతివేగంగా ప్రయాణిస్తున్న లారీల కారణమని స్థానికులు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నారు.
ఇసుక లారీలు పరిమితికి మించి ఓవర్ లోడ్ తో ప్రయాణించడంతో రోడ్లు అద్వాన్నంగా మారి అంబులెన్స్ కూడా వెళ్ళని పరిస్థితి దాపురించిందని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.
నిత్యం చర్ల భద్రాచలం రహదారిపై ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాల్లో కలుస్తున్న సంబంధిత అధికారులు చర్యలకు పూనుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుందని ప్రజాసంఘాల నాయకులు ఆదివాసి, దళిత సంఘాల నాయకులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు ఇసుక కాంట్రాక్టర్లు ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి



చూస్తున్నారుతప్పప్రజలసంక్షేమాన్నిపట్టించుకోవడం లేదని ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్ర మాని ప్రజల సౌకర్యార్థం నూతన రహదారి ఏర్పాటు చేయాలని, అతివేగంతో ప్రయాణిస్తున్న లారీలపై చర్యలు తీసుకొని ఇసుక లారీలను అదుపు చేయాలని పలువురు ప్రజా సంఘాల నేతలు స్థానిక ప్రజలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు.

## ఫిజియోథెరపి క్యాంపు తనిఖీ



పుల్లల చెరువు,ఫిబ్రవరి 12 జన సముద్రం న్యూస్.

మండల కేంద్రమైన పుల్లల చెరువు లోని నాన్ భవిత కేంద్రాన్ని ఎంఈవో1 వెంకట భాస్కర్ బుధవారం తనిఖీ చేశారు.ఫిజియోథెరఫి వైద్యాధికారి అంకారావు భవిత స్కూల్ విద్యార్థులకు ఫిజియోథెరఫి నిర్వహించారు.ఎంఈవో వెంకట భాస్కర్ మాట్లాడుతూ, మండలంలోని సిడబ్ల్యూఎస్ ఎన్ పిల్లలు పుల్లల చెరువు లోని భవిత కేంద్రం లో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న ఫిజియో తెరఫీ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఐఈఆర్టీ రంజిత్ మాట్లాడుతూ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని తెలిపారు.డాక్టర్ అంకారావు మాట్లాడుతూ,ఇంటి దగ్గర కూడా విద్యార్థులు క్రమం తప్పకుండా ఫిజియో తెరఫీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పూర్ణయ్య,ఉపాధ్యాయులు ఏ.శ్రీను,యు. కీర్తి,దివ్యంగా పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూర్ పంచాయతీని, పట్టించుకోండి.. "డిప్యూటీ మినిస్టర్ పవన్ సారు"..!!

- రైల్వే కోడూరు గ్రామపంచాయతీ.. "పారిశుద్ధ కార్మికుల నిరసన".. !!
- కోడూరు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి & దీనగాధ వర్ణనాతీతం..!!



తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 10 జనసముద్రం న్యూస్

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు 8 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం, 43 మంది కార్మికులకు పిఎఫ్ జమ చేయకపోవడం, గత రెండేళ్లుగా పనిముట్లు మరియు ఇతర సామగ్రి ఇవ్వకపోవడం వల్ల కార్మికులు నిరసన తెలిపారు.
ఆర్ యం టు యు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో తిరుపతి జిల్లా కన్వీనర్ దాసరి జయచంద్ర, పంచాయితీ నియోజవర్గ కన్వీనర్ ఎస్ చెన్నయ్య, ఆర్ పెంచలమ్మ, పెంచలయ్య, వి.పార్వతి, ఎస్. చెన్నమ్మ, టి. దేవమ్మ, డి. వెంకట శేషమ్మ, కె. యాననమ్మ పాల్గొన్నారు.
గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని, పిఎఫ్ జమ చేయాలని, పనిముట్లు మరియు ఇతర సామగ్రి ఇవ్వాలని నిరసన తెలిపారు.

## దాతకు సన్మానం

- కొయ్యలగూడెం మండలం దిప్పకాయలపాడు లో వెంకటనారాయణ ను సన్మానిస్తున్న దృశ్యం.
- దాతలు కొలువైన గ్రామం అభివృద్ధికి బాటలు వేస్తుందని హైకోర్టు న్యాయవాది గిద్దేమోహనరావు పేర్కొన్నారు.




జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల
రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 11,

ఏలూరుజిల్లా,కొయ్యలగూడెంమండలం,దిప్పకాయలపాడ ంగ్రామంలోగెడా.వెంకటనారాయణఅనేదాతృత్వమూర్తికి ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం లక్ష్మీప్రసాద్ తో కలసి సన్మానం చేశారు, వెంకటనారాయణ తన భర్త రాజబాబు, మరియు కుమార్తె వల్లీ సాహితి ల జ్ఞాపకార్థం మూడు లక్షల రూపాయలు హైస్కూల్ పేరిట పిఎసిఎస్ లో ఈనెల 10వ తేదీ డిపాజిట్ చేశారన్నారు. డిపాజిట్ పై వచ్చే వడ్డీతో విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా దాత కోరారు అన్నారు. ఈ సందర్భంగా డిపాజిట్ పత్రాన్ని అందచేశారన్నారు. ప్రతి సంవత్సరం విద్య మరియు క్రీడలలో రాణిస్తున్న వారిని ఎంపిక చేసి వారికి డిపాజిట్ ద్వారా సహాయం చేస్తామని తెలిపారు. యాదల రాంబాబు,సరియం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మనిషికి మనిషి సహాయం చేసే వ్యక్తుల సముదాయమే మానవత




లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 11

మనుషులకు మనుషులే సహాయం చేసే వ్యక్తుల సముదాయమే మానవత అని కెరీర్ గైడెన్స్ మోటివేటర్ పక్కీరయ్య పేర్కొన్నారు.బుధవారం స్థానిక వెలుగు పాఠశాలలో మానవత ఆధ్వర్యంలో విద్యార్థినులకు నైతిక విలువలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పక్కీరయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత వ్యక్తిత్వం కలిగి భావితరాలకు ఆదర్శంగా ఉండాలని ఆయన తెలియచేశారు.
అనంతరం మార్చి లో జరగబోయే 10 వ తరగతి విద్యార్థులు చక్కటి ప్రణాళికతోచదివితల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పట్టిసీమ భక్తుల కోసం బాట ఏర్పాటు

తూర్పుగోదావరి/సీతానగరం/ఫిబ్రవరి 11/జనసముద్రం న్యూస్ :

ప్రసిద్ధ శైవక్షేత్రం పట్టిసీమ శ్రీ వీరభద్రేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశాల మేరకు, వంగలపూడి మీదుగా నది గుండా వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బాట మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం ఈ పనులను సీతానగరం పీఏసీఎస్ చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాలతో భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపులు, మంచినీరు, మజ్జిగ సౌకర్యం కల్పిస్తున్నామని, స్థానికుల సహకారంతో అన్న సమారాధన ఏర్పాట్లు చేస్తున్నామని, నదిలో నీటి ప్రవాహం ఉన్నందున, నడక దారి బాటను సిద్ధం చేస్తున్నామని, భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఘనంగా పానుగంటి జయంతి వేడుకలు

తూర్పుగోదావరి/సీతానగరం/
ఫిబ్రవరి 11/జనసముద్రం న్యూస్ :

సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ తెలుగు కవి, 'కవిశేఖర' శ్రీ పానుగంటి లక్ష్మీ నరసింహారావు జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి. చిట్టిబాబు మాట్లాడుతూ 'ఆంధ్ర షేక్స్పియర్', 'ఆంధ్ర ఎడిసన్'గా పేరుగాంచిన పానుగంటి వారు మన సీతానగరానికి చెందిన వారు కావడం ఈ గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. తెలుగు శాఖాధిపతి ఎం. సుధామయి మాట్లాడుతూ తన 'సాక్షి' వ్యాసాల ద్వారా 'జంఘాలశాస్త్రి' పాత్రను సృష్టించి, సమాజంలోని దురాచారాలను, మాతృభాష పట్ల ఉన్న ఉదాసీనతను పానుగంటి వారు వ్యంగ్యంగా ఎండగట్టారని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జ్యోతి పానుగంటి వారి రచనలైన 'కంఠాభరణం', 'సాక్షి' వ్యాసాల ప్రాముఖ్యతను మరియు వారి జీవిత విశేషాలను వివరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని పానుగంటి వారికి ఘనంగా నివాళులర్పించారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

